
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

**బిల్డప్!**

ఓ అధికారి కంప్యూటర్ ముందు కూర్చుని, కీబోర్డ్పై టైప్ చేసుకుంటూ, ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అతనిని కలుసుకోడానికి వచ్చిన కొందరు వ్యక్తులు అక్కడ ఉన్న సోఫాలలో కూర్చున్నారు. కొద్దిసేపటితరువాత ఒక్కసారి సోఫాలపై కూర్చున్న వ్యక్తులను పరిశీలించి, ఫోను ముగించి, టైపింగ్ ఆపి, "చెప్పండి. మీరు వచ్చిన పని ఏమిటి?" అని అడిగాడు.

**మొదటి వ్యక్తి** : మీ కంప్యూటర్ పని చేయడం లేదని, కంప్యూటర్ స్క్రీన్ మీద ఏమీ కనబడడంలేదని, బాగుచెయ్యడానికి ఎవరినైనా పంపించమని మా సర్వీస్ సెంటర్‌కి ఫోన్ చేసారుట కదండి. దాని కోసమే వచ్చాను సార్. కంప్యూటర్‌ని చూపిస్తే దానిని సరిచేసే ప్రయత్నం చేస్తాను.

**ఆఫీసర్** : (తను ఇంతసేపూ టైపింగ్ చేసిన కంప్యూటర్‌ని చూపి) ఇదే ఆ కంప్యూటర్. మీకేమైనా అవసరం పడితే అడగండి. (తరువాత రెండవ వ్యక్తి వైపు తిరిగి) మీరు వచ్చిన పని ఏమిటి?

**రెండవ వ్యక్తి** : మీ ఫోన్ డెడ్ అయిందని, దానిని ఫిక్స్ చెయ్యడానికి ఎవరినైనా పంపమని అడిగారట కదా సార్! ఏ ఫోనో చెపితే దానిని త్వరగా ఫిక్స్ చేస్తాను.

**ఆఫీసర్** : (ఇంతసేపూ తను మాట్లాడిన ఫోన్‌ని చూపిస్తూ) ఆ ఫోన్ నిన్నటినుండి పని చెయ్యడంలేదు.

**మిగిలిన వ్యక్తులు** : (ఔరా! ఈయన ఎంత బిజీ! అంటూ ముక్కుమీద వేలు వేసుకున్నారు!)

The discussion between two drunk persons.
**First person :** Alcohol kills slowly.
**Second person :** So what? Who is in a hurry?

**Think positively**

Living on earth may be expensive, but it includes an annual free trip around Sun.

## అప్రస్తుత ప్రసంగం

ఓ నగరంలో, ఓ పేరున్న అవధానిగారి అష్టావధానం జోరుగా సాగుతోంది. ప్రేక్షకులు మంత్రముగ్ధులై వింటున్నారు. మధ్యలో అప్రస్తుత ప్రసంగం చేసే పృచ్ఛకుడు, అవధానిగారి వాక్ప్రవాహానికి అడ్డుకట్టవేస్తూ -

**అప్రస్తుత ప్రసంగం చేసే పృచ్ఛకుడు** : అయ్యా! అవధానిగారూ! ఈ రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే భార్యాభర్తలు, డాక్టర్ వృత్తిని చేపట్టిన భార్యాభర్తలు - ఇలా భార్యాభర్తలు ఒకే వృత్తిని చేపట్టడం మనం చూస్తున్నాం కదా! మరి మీ అర్ధాంగిగారు అవధానం చేస్తారా?

**అవధాని** : మా ఆవిడ ఇంటి పని ఒంటిచేత్తో చేస్తూ నిత్యం అవధానం చేస్తూనే ఉంటుంది. ఇలా అడుగుతున్నానని ఏమీ అనుకోకండి. మీ భార్యగారు కూడా మీలాగే అప్రస్తుత ప్రసంగం చేస్తూ ఉంటారా? జాగ్రత్తండోయ్! మీ సంసారం నవ్వులపాలవ్వకుండా చూసుకోండి.

**అప్రస్తుత ప్రసంగం చేసే పృచ్ఛకుడు** : ??? ☹

☺ ☺ ☺

A drunk was hauled into court.

**Judge :** Mister, you have been brought here for drinking.

**Drunk :** Great! When do we get started?

**Judge :** ☹

What is common about a man and candle?

A man with more fat should burn his calories to stay fit.

A candle even though lean contains more fat and thus should be burnt to control its fat.

☺ ☺ ☺

**Teacher :** Your future depends on your dreams.

**One student :** Grrrrr…..

**Other students :** He is strictly following the teacher's instructions and got into sleep.

An advertisement in front of a parachute selling shop says - "*Parachutes for sale! Best quality. No one has ever complained of a parachutes not opening.*"

☺ ☺ ☺

టీచర్ : రామూ! ఎందుకు ఆలస్యమయింది?

రాము : టీచర్! వేకువఝాములో కలవచ్చింది. అందులో ఇండియా, ఆస్ట్రేలియా ఐదురోజుల టెస్ట్‌మ్యాచ్‌లో ఫలితం తేలక, మాండటరీ ఓవర్లు కూడా బౌల్ చేసారు. ఆలస్యమైపోయింది.

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*